ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.11-06-2025 సమయం.19.05 గంటలు

**ముఖ్యాంశాలు**

1. రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రెండు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
2. తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. ఆక్సియమ్ మిషన్ 4 ప్రయోగం మరోసారి వాయిదా పడింది.
4. కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ జరుపుతున్న పిసి ఘోష్ కమీషన్ ఎదుట బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హాజరయ్యారు.

..................................

**REV JAISHANKAR BRUSSELS**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు బ్రస్సెల్స్‌లో యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షురాలు రాబర్టా మెట్సోలాతో ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయడం, ప్రజాస్వామ్య ఉమ్మడి విలువలను పరిరక్షించడం గురించి చర్చించారు. సమావేశం తర్వాత ఒక సామాజిక మాధ్యమంలో, డాక్టర్ జైశంకర్ వాణిజ్యం, సాంకేతికత భద్రతలో ఇరుదేశాల భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంపై రాబర్టా మెట్సోలా సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేశారు. విభిన్న రంగాలలో రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం అనేక సంవత్సరాలుగా బలపడిందని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో EU కాలేజ్ ఆఫ్ కమిషనర్స్ భారతదేశానికి తొలిసారిగా వచ్చిన పర్యటనతో పెద్ద ప్రోత్సాహాన్ని పొందిందని ఆకాశవాణి

ప్రతినిధి తెలియజేశారు. డాక్టర్ జైశంకర్ యూరోపియన్ వాణిజ్య ఆర్థిక భద్రత కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్‌ను కూడా కలిశారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య సమగ్రమైన, సమతుల్యమైన అర్థవంతమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలలో పురోగతిని వారు గుర్తించారు.

NSD

**VAISHNAW - BSF PERSONNEL**

త్రిపుర నుండి కాశ్మీర్ కు విధి నిర్వహణ పై వెళ్లే BSF సిబ్బందికి అనుచితమైన పాత రైళ్లను అందించినందుకు - అధికారులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ - కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు అలీపుర్దువార్ డివిజన్ కు చెందిన నలుగురు అధికారులను తక్షణమే సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన అధికారులలో ముగ్గురు సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు, ఈశాన్య సరిహద్దు రైల్వే జోన్ కు చెందిన అలీపుర్దువార్ డివిజన్ కు చెందిన కోచింగ్ డిపో అధికారి ఉన్నారు. భద్రతా దళాల గౌరవం, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, ఏ స్థాయిలోనూ ఎటువంటి - నిర్లక్ష్యాన్ని సహించబోమని వైష్ణవ్ అన్నారు. BSF సిబ్బంది కోసం ప్రత్యేకంగా అగర్తల నుండి ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంఘటనపై విచారణకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

NSD

**AXIOM MISSION:**

భారత వ్యోమగామి - శుభాన్షు శుక్లాను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లే ఆక్సియమ్ మిషన్ 4 ప్రయోగం వాయిదా పడిందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఫాల్కన్ 9 బూస్టర్ లో - ద్రవ ఆక్సిజన్ లీకేజీని కనుగొన్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. ఇస్రో, ఆక్సియమ్, స్పేస్ఎక్స్ బృందాలు కలిసి, సంయుక్త సమీక్ష జరిపిన తర్వాత, ఈ సాంకేతిక సమస్యను సరిదిద్దాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

NSD

**PM-SOCIAL SECURITY :**

తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సాధిస్తోందని అత్యధిక మందికి ప్రయోజనం కలిగే ప్రజాహిత పథకాలను అమలు చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాగా మనదేశ సామాజిక భద్రత అమలు 2015 లో 15 శాతం ఉండగా, 2025 లో అది 64.3 శాతానికి పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి. కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయా సామాజిక మాధ్యమ పోస్టుకు స్పందిస్తూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ ప్రభుత్వ చర్యలు, పథకాలు అత్యధిక మందికి చేరుకోవడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

NSD

**IMD-WEATHER**

రేపటి నుంచి 5 రోజుల పాటు దక్షిణ తీర ప్రాంతాలు కొంకణ్ , గోవాలోని కొన్ని ప్రదేశాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు  కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ హిమాలయ ప్రాంతంతో సహా వాయువ్య భారతంలో రాబోయే 2 రోజుల్లో వేడిగాలుల పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**REV CABINET – DECISION**

రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రెండు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులలో కోడెర్మా - బర్కకానా రైలు మార్గాన్ని 3 వేల 63 కోట్ల రూపాయల వ్యయంతోను, బల్లారి - చిక్జాజూర్ రైలు మార్గాన్ని 3 వేల 342 కోట్ల రూపాయల వ్యయంతో డబ్లింగ్ చేస్తారు. క్యాబినెట్ సమావేశం తర్వాత సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.... 133 కిలోమీటర్ల కోడెర్మా - బర్కకానా డబ్లింగ్ ప్రాజెక్ట్ 938 గ్రామాలకు, 15 లక్షల జనాభాకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టులు

జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలు - కోడెర్మా, చత్ర హజారీబాగ్, రామ్‌గఢ్‌లను కలుపుతాయని చెప్పారు.

అశ్వినీ వైష్ణవ్ బైట్ .........

185 కిలోమీటర్ల రెండవ ప్రాజెక్ట్ బళ్లారి - చిక్జాజూర్ డబ్లింగ్ రైలు మార్గం - మంగళూరు పోర్టును సికింద్రాబాద్‌కు కలుపుతుందని వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్ట్ లైన్ - కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుండా వెళుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఇనుప ఖనిజం, కోకింగ్ బొగ్గు, ఉక్కు, ఎరువుల రవాణాకు ఉపయోగపడుతుందని వైష్ణవ్ తెలియజేశారు.

అశ్వినీ వైష్ణవ్ బైట్ .........

**KCR :**

కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ జరుపుతున్న పిసి ఘోష్ కమీషన్ ఎదుట బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హాజరయ్యారు. హైదరబాద్ బిఆర్ కె భవన్ లో ఈ ఉదయం జరిగిన విచారణలో కమిషన్ అధ్యక్షుడు పిసి ఘోష్ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు సంబంధించి మాజీ ముఖ్యమంత్రికి పలు ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు తన వివరణకు మద్దతుగా పలు డాక్యుమెంట్లను సమర్పించారు. ఈ కేసులో కమిషన్ విచారించిన 115 వ వ్యక్తిగా చంద్రశేఖర్ రావు అయ్యారు. అంతకు ముందు చంద్రశేఖర్ రావు సిద్దిపేట జిల్లా, యర్రవల్లి నుంచి బి ఆర్ కె భవన్ కు చేరుకున్నారు. మాజీ మంత్రి హారీష్ రావు, ఎం ఎల్ సి మధుసూధనచారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపి లు, పార్టీ నేతలు కూడా ఆయన వెంట ఉన్నారు.

MIDDAY

Special Feature - 11 Years of Govt 11 06 2025

Theme - Transport and Infrastructure

NRT:
సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాల శ్రేణిని ప్రసారం చేస్తోంది. ఈ రోజు రవాణా మౌలిక వసతుల్లో సాధించిన ప్రగతిపై ఒక కథనం .... :

Voicecast:

NRT:
ఈ విజయాలన్నీ కలసి ఉత్పాదకతను పెంచుతూ, రవాణా అనుసంధానతను మెరుగుపరుస్తూ, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పునాది వేస్తున్నాయి. ---

Desk

**GAURAV** **EP-I**
**11.06.2025**

**REV JAISHANKAR BRUSSELS**

External Affairs Minister Dr S Jaishankar today discussed further strengthening of India-EU parliamentary ties, building upon shared values of democracy and pluralism with President of European Parliament, Roberta Metsola in Brussels. In a social media post after the meeting, Dr Jaishankar said he valued her positive sentiments on advancing India-EU partnership in trade, technology and security. Our correspondent reports that India-European Union strategic partnership has strengthened over the years across diverse sectors and got a big boost with the first-ever visit of

the EU College of Commissioners to India in February this year.

**Dr Jaishankar also met European Commissioner for Trade and Economic Security, Maros Sefcovic. They recognised the progress in discussions for a comprehensive, balanced and meaningful Free Trade Agreement between India and EU. They agreed that it would elevate the strategic partnership that is rapidly acquiring new dimensions and facets.**

**<><>Suparna/1732 hrs**

**GAURAV EP-I**

**11.06.2025**

**VAISHNAW - BSF PERSONNEL**

Union Railway Minister Ashwini Vaishnaw took stern action against officials for providing unsuitable and old trains to BSF Personnel going for Duty to Kashmir from Tripura. Four officials from the Alipurduar Division have been suspended with immediate effect. The suspended officers includes three Senior Section Engineers and the Coaching Depot Officer of Alipurduar Division of Northeast Frontier Railway zone. Mr Vaishnaw said that the dignity and comfort of security forces are of the utmost priority and that such negligence will not be tolerated at any level. A special train from Agartala is now being arranged exclusively for BSF personnel, with full attention to their convenience and honour. The Ministry of Railways has also ordered a detailed inquiry into the entire incident.

**<><>DIPENDRA/1755 HRS**

**GAURAV EP-1 11.06.2025**

**PM - SOCIAL SECURITY**

Prime Minister Narendra Modi today reaffirmed the government's unwavering dedication to welfare-driven development, ensuring that various pro-people schemes reach maximum number of citizens. According to the latest data from the International Labour Organization's, India's social security coverage has increased from 19 per cent in 2015 to 64.3 per cent in 2025. Responding to a social media post by Labour and Employment Minister Dr. Mansukh Mandaviya said, Mr Modi lauded the commendable rise in effectiveness and outreach of these initiatives.

**<><>DIPENDRA/1506 HRS**

**GAURAV EP-1 11.06.2025**

**REV CABINET - DECISION**

Union Cabinet has approved two projects of Ministry of Railways with total cost of six thousand 405 crore rupees. **The projects include doubling of Koderma - Barkakana rail line has been approved at a cost of three thousand and 63 crore rupees while the doubling of Ballari - Chikjajur rail line approved at a cost of three thousand and 342 crore rupees**. Briefing media in New Delhi after the Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that Koderma - Barkakana doubling project of 133 Kilometer will provide enhanced connectivity to 938 villages and 15 lakh population. He said, the projects will connect four district in Jharkhand - Koderma, Chatra

Hazaribagh and Ramgarh. Mr Vaishnaw infromed that the project section will pass through a major coal producing area of Jharkhand.

**(Byte - Ashwini Vaishnaw)**

Mr Vaishnaw said, the second project Ballary - Chikjajur doubling rail line of 185 kilometer will connect Manglore port to Secunderabad. He said, the project line traverses through Ballari and Chitradurga districts of Karnataka and Anantapur district of Andhra Pradesh. **Mr Vaishnaw said that the project will cater to transport of iron ore, coking coal, finished steel and fertilizers.**

**(Byte - Ashwini Vaishnaw)**

**AXIOM MISSION:** Union Minister of State for Science and Technology Dr Jitendra Singh has said that the launch of Axiom Mission 4, carrying India's astronaut Shubhanshu Shukla to the International Space Station, is postponed. In a social media post, Dr Singh said a liquid oxygen leak was detected during a seven-second hot test of Falcon 9's booster. He said that after a joint review by ISRO, Axiom and SpaceX teams, it was decided to rectify the issue and revalidate before liftoff. NSD

**KCR:** BRS supermo and former Chief Minister Chandrashekar Rao appeared before the Kaleshwaram Commission of inquiry today at BRK Bhavan in Hyderabad. The inquiry lasted approximately 50 minutes and the Commission Chairman P C Ghosh questioned the former Chief Minister on the Kaleshwaram Lift Irrigation Project details. During the session, Chandrasekhar Rao submitted several documents in support of his statements. He is the 115th person to be examined by the Commission. Former Minister T Harish Rao also accompanied

him in the same vehicle. Earlier, he departed from his farmhouse in Erravalli in Siddipet district and reached BRK Bhavan. He was accompanied by a group of party leaders, including MLC Madhusudan Chary and a few MLAs MP Vaddiraju Ravichandra, and leaders. Meanwhile, BRS Working President K T Rama Rao criticised Chief Minister Revanth Reddy and Congress government. Speaking to media at BRK Bhavan, tarka Rama Rao strongly defended Chandrasekhar Rao's role in transforming Telangana, especially through Kaleshwaram Lift Irrigation Project. He questioned whether government would issue notices to Chandrasekhar Rao for increasing Telangana's paddy cultivation to over one crore acres—surpassing Punjab and Haryana. He accused Congress government of resorting to diversionary tactics through enquiries, false cases, and baseless allegations to distract public from the non-fulfilment of its six guarantees made during the election. MIDDAY

**GAURAV EP-I 11.06.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has said that Monsoon is likely to be in active phase with heavy to very heavy rainfall at a few places and extremely heavy falls at isolated places over south peninsular India, Konkan and Goa during $12^{th}$ to the 16th of this month. The Weather department has also forecast heat Wave to severe heat wave conditions over Northwest India including Western Himalayan Region during the next 2 days. Places over Marathawada, Chhattisgarh, Andaman and Nicobar Islands, Tamil Nadu, Puducherry and Karaikal are likely to experience thunderstorms with lightning and gusty winds during the next 2-3 days.

**PRIYA/1729 HRS**